కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ

తిరుపతి సిటి : వేమన విజ్ఞాన కేంద్రంలో ఆధ్వర్యంలో రెండునెలల పాటు నిర్వహించిన కంప్యూటర్ శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిసాయి. మొత్తం 71 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, 46 మంది విద్యార్థులు తుది పరీక్షకు హాజరయ్యారు. అలాగే టాలీ కోర్సుకు పది మంది విద్యార్థులు పరీక్ష రాశారు. కోర్సు పూర్తి చేసుకున్న 56 మందికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు టెంకాయల దామోదరం, మల్లారపు నాగార్జున, నైపుణ్యాభివృద్ధి ప్రిన్సిపాల్‌పి.పంచముఖేశ్వరరావు, అధ్యాపకులు జయశంకర్, వినయలత, ప్రమోద్ పాల్గొన్నారు.

బడి బస్సు భద్రమేనా..?

50శాతం ఫిట్ 'లెస్'..!

బడి బండి కదలాలంటే నెట్టాల్సిందే.. (ఫైల్)

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రయివేట్ పాఠశాలలు, కాలేజీల యజమాన్యాలు ఒక్కో విద్యా సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలల్లో ఫీజులు వసూళ్ల చేస్తుంటాయి. ఇందులో బస్సు ఫీజు అదనం. ఒక్కో స్కూలు ఒక్కోలా ఏడాదికి రూ.12 నుంచి, రూ.14 వేల వరకు విద్యార్థుల నుంచి బస్సు ఫీజు గుంజుతున్న పరిస్థితి. ఇక్కడి వరకు ఇలా ఉన్నా, బస్సులను ఫిట్ గా ఉంచుకోవాలన్న కనీస నిబంధనలు కూడా పక్కన పెట్టేస్తున్నాయి. దీంతో తరచూ మరమ్మతులకు గురవుతూ విద్యార్థులకు చుక్కలు చూపెడుతున్నాయి. జూన్ 2న కాలేజీలు,12న స్కూళ్లు పున్ణప్రారంభమయ్యాయి. అయినా ఇప్పటికీ పలు విద్యాసంస్థలు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తీసుకోలేదు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు వందకు పైగా ప్రయివేటు విద్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటికి 50 బస్సులకు మాత్రమే పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లు తీసుకోవడం ఇందుకు ఉదాహరణ.

భద్రత, ప్రమాణాలు ముఖ్యం

ప్రతి ఏటా మే 15వ తేదీతో బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల గడువు ముగుస్తుంది. ఆలోపు రెన్యువల్ చేసుకోవాలి. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి స్కూలు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలి. లేని పక్షంలో అవి రోడ్లపైకి రాకూడదు. కానీ కొన్ని విద్యాసంస్థల యజమాన్యాలు ఇప్పటికీ దరఖాస్తు చేయలేదని రవాణాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ సమయంలో మోటార్ వాహనాల చట్టం ప్రకారం పలు అంశాలను రవాణా శాఖలోని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు (ఎంవీఐలు) పరిశీలిస్తారు. సదరు వాహనాలను నడిపే డ్రైవర్ల వయసు 60 ఏళ్లలోపు ఉండాలి. డ్రైవర్ భారీ వాహనాల లైసెన్స్ కలిగి ఉండాలి. విద్యార్థులు బస్సు ఎక్కే, దిగే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకునేందుకు సహాయకుడు ఉండాలి. బస్సులో ప్రథమ చికిత్స కిట్, అగ్నిమాపక పరికరాలు, సీట్ల మధ్య నిర్ణీతస్థాయిలో ఖాళీ, అత్యవసర మార్గాలు ఉండాలి. వాహనానికి సంబంధించి ఆర్‌సీ, పొల్యూషన్, ఇతరత్రా పత్రాలు తప్పనిసరి. వీటితోపాటు వాహనం టైర్లు, బ్రేకులు, ఇంజిన్ కండీషన్ తదితరాలు పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేయాల్సి ఉంది. అయితే ఈ ప్రమాణాలన్నిటినీ ప్రయివేట్ స్కూళ్ల యాజమాన్యాలు, రవాణా శాఖ అధికారులు మొక్కుబడిగా పాటిస్తూ ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఇక తేడాది పలు బస్సు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఒక విద్యార్థి మతి చెందారు. గతేడాది ఏప్రిల్ లో ఒంటి పూట బడి ముగించుకొని విద్యార్థులను ఇళ్లకు తీసుకెళుతున్న ఓ బస్సు నడిబొడ్డులో మిట్ట మధ్యాహ్నం ఆగిపోవడంతో విద్యార్థులు దాన్ని తోయడం సామాజిక మాధ్యమాల్లో తీవ్ర దుమారాన్ని లేపింది.

ప్రతి బస్సుకూ ఫిట్నెస్ తప్పనిసరి: దామోదర్ నాయుడు, ఎంవీఐ శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో 90 ప్రైవేట్ స్కూళు, కాలేజీల బస్సులు ఉన్నాయి. 70 బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు పూర్తయ్యాయి. తక్కిన వారు కూడా ఫిట్నెస్ పరీక్షలు చేసుకోవాల్సిందిగా సోమవారం స్థానిక ఎంవీఐ కార్యాలయంలో యాజమాన్యాలతో సమావేశం నిర్వహించాం. నిబంధనలు పాటించుకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించాం.

స్కూల్ బస్సుల ఆకస్మిక తనిఖీలు

పుత్తూరు టౌన్ : మున్సిపాలిటీలోని ఆర్డీవో కార్యాలయంలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను ఆర్‌టిఒ చంద్రశేఖర్, పుత్తూరు డివిజన్ డిఎస్‌పి రవికుమార్ సంయుక్తంగా సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ ఓబయ్య పాల్గొన్నారు.

'తల్లికి వందనం' ఆప్కాస్ ఉద్యోగులకూ ఇవ్వాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రతి అర్జీదారునికి గడువులోపు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్‌ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలు 307 అర్జీలు వచ్చాయి.

– తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆక్రమించిన 20 ఎకరాల స్వామి హథీరాంజీ మఠం భూములపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి మధు వినతిపత్రం ఇచ్చారు. పేద, మధ్యతరగతి ప్రజలు మఠం భూముల్లో నిర్మించుకున్న ఇళ్లకు తాము వ్యతిరేకం కాదన్నారు.

– తిరుపతి రూరల్ పేరూరు గ్రామపంచాయతీలోని ప్రభుత్వ, కాల్వ పోరంబోకు భూముల్లో అక్రమ కట్టడాలు చేపడుతున్నారని రూరల్ ఎంపిపి మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి విడుదల మాధవరెడ్డి, సర్పంచి దామినేటి కేశవులు వినతిపత్రం ఇచ్చారు.

– తాము కొన్న స్థలాన్ని కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతూ అక్కడే తిష్ట వేశారని, అర్బన్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి 164 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నామని ప్రనకటించారని, అయితే అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తూనే ఉన్నారని బాధితురాలు సంపూర్ణమ్మ మరోసారి ఫిర్యాదు చేశారు. అధికారులు ఆదేశాలు ఇచ్చినా విలువ లేదా అని ప్రశ్నించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 307 అర్జీలు

శ్మశానానికి దారి చూపండి

సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండల పరిధిలో తడకండ్రిగ గ్రామంలో శ్మశానానికి వెళ్లడానికి రైల్వే ట్రాక్‌కు అడ్డుగా గోడలు నిర్మించారని, దీంతో శ్మశానానికి వెళ్లడానికి వీలు లేకుండా పోయిందని కాంగ్రెస్ అధ్యక్షులు బాలగురవం బాబు వినతిపత్రం ఇచ్చారు. తడ మండలంలో సుభాషిని గ్యాస్ ఏజెన్సీ వారు నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు గ్యాస్ విక్రయిస్తున్నారన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేయాలి

తిరుపతి టౌన్ : కార్పొరేషన్ పరిధిలో ఏడంతస్తుల అక్రమ భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని కమిషనర్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. డయల్ యువర్ కమిషనర్, ప్రజాసమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదికకు 43 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య ఉన్నారు.

– తిరుపతి నగర పాలక సంస్థలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కమిషనర్‌కు యూనియన్ నాయకులు షేక్ కరీముల్లా వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ సభ్యులు ధనుంజయులు, ముని ,దేవేంద్ర, నాదముని, రేవతి, బాల పాల్గొన్నారు.

'తల్లికి వందనం' వర్తింపజేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'తల్లికి వందనం పథకం'ను కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకూ వర్తింజేయాలని ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు జి.చిన్నబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సుమన్ సంయుక్తంగా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో 25వేల కంటే తక్కువ జీతం పొందే ఉద్యోగులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

కెబిఆర్‌పురం మామిడి రైతుల ధర్నా

పుత్తూరు టౌన్ : మామిడి రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గిట్టుబాటు ధరను ఫ్యాక్టరీ యాజమాన్యం ఇవ్వాలని కెబిఆర్‌పురం మామిడి రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. రైతుసంఘం నాయకులు కేశవులు మాట్లాడుతూ తోతాపురికి రూ.12 రూపాయలు ఇస్తామని ప్రకటించిన తక్కువకే కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. మామిడి రైతులు రవివర్మ, ఉపేంద్ర వర్మ, ఓబుల్‌రాజు పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టరేట్‌లో...

బిఎన్ కండ్రిగలో బడికి బీగం

విలీన 'రణం'

పార్లపల్లి.ఎ, ఆలత్తూరు గ్రామస్తుల నిరసన

కలెక్టరేట్‌కు పెద్దఎత్తున పేరెంట్స్ కమిటీలు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం), బుచ్చినాయుడు కండ్రిగ, కెవిబిపురం

'మా బడి మా ఊళ్లోనే ఉండాలని.. వేరే బడి మాకొద్దు' అని జిల్లావ్యాప్తంగా విలీన ప్రకంపణలు మార్మోగాయి.. బడులకు తాళం వేసి విలీన నిర్ణయం వెనక్కి తీసుకునేంత వరకూ తరగతులు జరగడానికి వీల్లేదంటూ విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు, గ్రామస్తులు నినాదాలు చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేపథ్యంలో కలెక్టర్‌కు సైతం పేరెంట్స్ కమిటీలు తమ మొర వినిపించాయి.

బుచ్చినాయుడు కండ్రిగ మండలం పార్లపల్లి ఎ గ్రామస్తులు బడికి తాళం వేసి నినాదాలు చేశారు. 3, 4, 5 తరగతుల పిల్లలను పివి కండ్రిగ పాఠశాలకు పంపించాలంటే మూడు కిలోమీటర్ల దూరం నడచి వెళ్లాలని, భద్రత లేని ఆ బడికి తమ పిల్లలను పంపించేది లేదని తల్లిదండ్రులు స్పష్టం చేశారు. విలీనం చేయరాదని గతంలో అనేకమార్లు ఎంఇఒ దృష్టికి తీసుకెళ్లినా తమ పిల్లల గోడు పట్టించుకోలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మునిరత్నం, సుబ్రమణ్యం, రామచంద్రయ్య, గంగయ్య, అయ్యప్ప, చలపతి పాల్గొన్నారు.

ఆలత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం శాంతియుతంగా ప్లకార్డులతో 'పాఠశాల మా హక్కు.. విద్య మా భవిష్యత్' అంటూ నిరసన తెలిపారు. తమ ఊళ్లో పాఠశాల మూసివేస్తే ఇక్కడి చిన్నారులు ఏడు కిలోమీటర్లకు పైగా దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం తమ విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుని ఆలత్తూరు పాఠశాలను యథాతథంగా కొనసాగించాలని పేరెంట్స్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు, గ్రామస్తులు డిమాండ్‌చేశారు.

కెవిబిపురం మండలంలో మొత్తం 75 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 4,962 మంది విద్యార్థులు చదువుతున్నారు. మండల కేంద్రానికి మారుమూల ప్రాంతమైన గురుకుల కండ్రిగ గ్రామంలోనూ, వగత్తూరు గ్రామంలోనూ చదువుతున్న విద్యార్థులను దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలోని రాయపేడు పాఠశాలలో విలీనం చేశారు. ఎస్ఎల్‌పురం ఎస్టీ కాలనికి చెందిన శ్రీనివాసులు మాట్లాడుతూ తమ గిరిజన పిల్లలు తమ పాఠశాలకు పోవాలంటేనే ఏడుస్తారని, దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో వాగులు వంకలు దాటుకుని వెళ్లలేరన్నారు. తమ పిల్లలను అంత దూరం పంపించడం కుదరదని ధర్నా చేశారు. సూరమాల పాఠశాలలో 3, 4, 5 తరగతులు చదువుతున్న 16 మంది విద్యార్థులు ఏడు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. దీంతో స్కూలుకు తాళం వేసి తల్లిదండ్రులు రోడ్డెక్కారు. గురుకులకండ్రిగ, వగత్తూరు, బంగారమ్మ కండ్రిగ గ్రామస్తులు మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కూటమి నిర్ణయం వల్ల ప్రతి విద్యార్థి దాదాపు నాలుగైదు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ విద్యార్థుల నిరసన కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు.

ఎన్నిసార్లు వినతులు ఇచ్చిన పట్టించుకోలేదు....

మా గ్రామానికి సమీపంలో ఉన్న సి మల్లవరం గ్రామంలో పాఠశాలకి 3, 4, 5 తరగతులను విలీనం చేశారని పెరుమాళ్ళపల్లి, చందమామ పల్లి, కొప్పరవాండ్లపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పేరెంట్స్ కమిటి సమావేశంలో విలీనం వద్దని నిర్ణయం చేసినా పట్టించుకోలేదని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అలాగే పుత్తూరు మండలం నేసనూరు వడ్డిండ్లు గ్రామానికి చెందిన జి.వెంకటరత్నం వినతిపత్రం ఇచ్చారు. విలీన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకూ తరగతి గదులు నిర్వహించకుండా తాళం వేశామని చెప్పారు.

పిల్లల ప్రాణాలకు భద్రత లేదు....

మా ఊరి నుండి విలీనం చేయబడిన పాఠశాలకు వెళ్లాలంటే జాతీయ రహదారి 7, రెండు సర్వీసు రోడ్లను, మద్యం షాపు ప్రాంతం, ఏటి కాలువ ఇలాంటి సమస్యలతో మా పిల్లల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని, విలీనం ప్రక్రియ నుండి మా గ్రామ పాఠశాలలను మినహాయించాలని కోరుతూ తొట్టెంబేడు మండలం చిన్నసింగమల పంచాయతీ చిన్న సింగమల గ్రామానికి చెందిన ఓంకార్, విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన తెలిపారు. అలానే సూళ్లూరుపేట నియోజకవర్గంలో కూడా పాఠశాలల విలీనంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు.

విద్యార్థుల ప్రయోజనాల కోసమే : కెవిఎస్ కుమార్, డిఇఒ

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన పాఠశాలల విలీనం అనేది విద్యార్థుల దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించడానికి నిర్ణయించబడింది. జిల్లావ్యాప్తంగా విలీనం అయ్యే పాఠశాలలకు వెళ్ళడానికి 3, 4, 5 తరగతుల విద్యార్థులకు నెలకు 600 చొప్పున ప్రభుత్వం ఇవ్వడానికి నిర్ణయించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా తిరుపతి జిల్లా నుండి 12వేల మంది విద్యార్థులకు నెలకు 600 చొప్పున విలీనమైన పాఠశాలకు వెళ్లడానికి రవాణా ఖర్చులకు అందించనున్నాము. జూలై మాసంలో ఇందుకు సంబంధించిన నగదు వారి ఖాతాలకు బదిలీ చేయడానికి ఏర్పాట్లు చేశాము. ఏదేని కొత్త పాలసీ అమలుకు మొదట్లో ఇలాంటి ఇబ్బందులు సర్వసాధారణంగా వస్తాయి.అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఇటువంటి ఇబ్బందులను అధిగమించడానికి ప్రయత్నాలు చేస్తాం.

నారాయణా...నిరీక్షణ ఎన్నాళ్లు..?

శెట్టిపల్లి భూములు కొలిక్కి వచ్చేనా... సుదీర్ఘకాలంగా బాధితుల ఆవేదన

కార్పొరేషన్ నుంచి తుడాకు బదిలీలో జాప్యం నేడు మంత్రి శెట్టిపల్లి, స్కావెంజర్ కాలనీ పరిశీలన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

శెట్టిపల్లి భూ సమస్య విషయంలో బాధితులు విసిగిపోయారు.. ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు తప్ప, భూముల విషయాన్ని మాత్రం పరిష్కరించడం లేదు. కూటమి హయాంలోనూ అదిగో, ఇదిగో అంటూ మంత్రులు, కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్ మాటలు కోటలు దాటాయి తప్ప.. భూములను మాత్రం బాధితులకు చూపలేదు.. ఏప్రిల్ నెలాఖరుకంతా భూములు ఇచ్చేస్తాం అని స్వయంగా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రెస్‌మీట్‌పెట్టి మరీ చెప్పారు.. ఏప్రిల్, మే నెలలు పోయి, జూన్ నెల కూడా వచ్చేసింది.. ఏమైతేనేం శెట్టిపల్లి రైతులు, మధ్యతరగతి ప్రజలు ఉత్తుత్తి హామీలు, ఉత్తుత్తి సమీక్షలు, ఉత్తుత్తి పరిశీలనలతో విసిగిపోయారు. మళ్లీ మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ మంగళవారం శెట్టిపల్లి, స్కావెంజర్ కాలనీలను పరిశీలించనున్నారు. ఏదిఏమైనా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తమ అనుభవంలోని భూములకు సర్వహక్కులు కల్పించాలని మూడు తరాలుగా గ్రామస్తులు పోరాడుతూనే ఉన్నారు. ఈ సమస్య పరిష్కారమైతే దాదాపు రెండువేల మంది రైతులకు, ఇళ్లస్థలాల వారికి లబ్ది చేకూరనుంది.

శెట్టిపల్లి సుదీర్ఘకాలంగా (76 ఏళ్లుగా) బాధితులను బాధిస్తోంది.. కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఏ విధంగా ఈ భూముల్లో 'బిజినెస్' చేయాలని ఆలోచిస్తున్నారే తప్ప, బాధితుల భూముల సమస్య పరిష్కార దిశగా అడుగు ముందుకు పడటం లేదు. కళ్లెదుటే భూమి ఉన్నా వ్యవసాయం చేసుకోలేదు. అవసరాల కోసం అమ్ముకోలేక తరతరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిపిఎం పోరాట ఫలితంగా శెట్టిపల్లి భూముల పరిష్కారంలో అధికారుల్లో, ప్రజాప్రతినిధుల్లో కదలిక వచ్చింది. గత వైసిపి ప్రభుత్వం శెట్టిపల్లి భూములను తుడా నుంచి కార్పొరేషన్‌కు బదలాయించింది. వంద ఎకరాలు కార్పొరేషన్ పరిధిలోకి రావడంతో ప్లాట్లు కలిగిన వారికి ప్రొసీడింగ్స్ పత్రాలను ఇచ్చింది. ఆ తరువాత ప్రభుత్వం మారడంతో ఈ వ్యవహారం 'కూటమి' చేతుల్లోకి వచ్చింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా శెట్టిపల్లి భూ సమస్యను కూటమి తేల్చలేదు. ఆర్థిక వనరులు లేక తిరుపతి కార్పొరేషన్ తాము నిర్వహణ చేయలేమని చేతులెత్తేసింది. తాజాగా తుడాకు బదలాయించి ఆ భూములు లేఔట్లు వేసి వాటి ద్వారా వచ్చే నిధులతో ఆ భూములను అభివృద్ధి చేయాలని కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య, కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రతిపాదించారు. ఈ మేరకు ఈ ప్రతిపాదనను కలెక్టర్ ప్రభుత్వానికి పంపారు. ఈ ప్రతిపాదనను క్యాబినెట్లో పెట్టి ఆమోదం తెలుపుతారో, లేదంటే ప్రత్యేక జీవో తెచ్చి ఆమోదిస్తారో వేచి చూడాల్సిందే. శెట్టిపల్లి భూ సమస్యను కార్పొరేషన్ నుంచి తుడాకు బదలాయించడం పట్ల శెట్టిపల్లివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయ భూమి 30 శాతం తీసుకునేలా, లేఔట్ల ద్వారా ఇళ్లస్థలాలకు సంబంధించి 50:50 నిష్పత్తి ప్రకారం తీసుకునేలా ఒప్పందం జరిగింది. ఇక్కడ వంద ఎకరాలు అభివృద్ధి చేయాలంటే తుడాకు వంద కోట్ల నిధులు అవసరం అవుతుంది. తుడా వద్ద కూడా అంత నిధులు లేవు. లేఔట్లు వేసి వచ్చిన నిధుల్లో అభివృద్ధికి ఖర్చు చేస్తామని తుడా వీసీ ఎన్.మౌర్య తెలిపారు. తుడా ఛైర్మన్‌గా డాలర్ దివాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత శెట్టిపల్లి గ్రామంలో పరిశీలించారు.

తుడాతోనే శెట్టిపల్లికి న్యాయం : రాధాక్రిష్ణ, సాధన కమిటీ కన్వీనర్

శెట్టిపల్లి భూముల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారానికి తుడాకు బదలాయిస్తేనే న్యాయం జరుగుతుంది. మూడు తరాల నుంచి పోరాటం చేస్తున్నాం. సమస్య పరిష్కరించడంలో పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కూటమి హయాంలో అయినా కదలిక వస్తుందనుకుంటే సమస్యను జాప్యం చేస్తూనే ఉన్నారు. శెట్టిపల్లి భూ పోరాట కమిటి ఆధ్వర్యంలో పోరాటం చేసిన ప్రతిసారీ అధికారుల్లో, పాలకుల్లో కదలిక వస్తుంది తప్ప, తరువాత యధాలాపంగా జాప్యం చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరిస్తే దాదాపు రెండువేల మందిపైనే లబ్దిపొందనున్నారు.

శెట్టిపల్లిలో భూముల వివరాలు

మొత్తం భూముల వివరాలు	: 636 ఎకరాలు
సి ఆర్ఎస్ భూములు	: 97.5 ఎకరాలు మిగులు భూములు: 538.5
ప్రభుత్వ భూమి	: 146 ఎకరాలు వ్యవసాయ భూమి :145 ఎకరాలు
21 లేఔట్ల ద్వారా ప్రైవేట్ వ్యక్తులు ఉన్నవి	: 123 ఎకరాలు

'పి4' పద్ధతిలోకి స్కావెంజర్‌కాలనీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'పి4' పద్ధతిలో స్కావెంజర్ కాలనీని పునర్నిర్మించేందుకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మంగళవారం సందర్శించనున్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య విభాగంలో పనిచేసే కార్మికులు స్కావెంజర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సర్వే నంబర్ 414/2ఎలో 3 ఎకరాల 50 సెంట్లు స్థలం ఉంది. ఈ భూమి ప్రైవేట్ మార్కెట్లో 40-50 కోట్ల పైమాటే. తిరుపతి నడిబొడ్డున ఈ స్కావెంజర్ కాలనీ ఉండటం వల్ల చాలా మంది ప్రైవేట్ వ్యక్తుల కన్ను ఈ స్థలంపై పడింది. అయితే పారిశుధ్య కార్మికులకు వామపక్షాల మద్దతు ఉండటం వల్ల ప్రైవేట్ వ్యక్తుల ఆటలు సాగే పరిస్థితి లేదు. కార్పొరేట్ కంపెనీలు సైతం స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నించి విఫలమయ్యాయి. మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్కావెంజర్ కాలనీని రీడెవలప్‌మెంట్ పి ఫోర్ పద్ధతిలో చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ఇందుకుగాను పారిశుధ్య కార్మికులు అందరూ అంగీకరిస్తారా, లేదా అన్నది వేచి చూడాల్సిందే.

ముక్కంటి సేవలో 'సుద్దాల'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, రచయిత సుద్దాల అశోక్ తేజ సోమవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయనకు ప్రజా కళావేదిక వ్యవస్థాపకుడు అరవ జయపాల్, వేటపాలెం కళాశాల ప్రిన్సిపాల్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయితా మురళి కష్ణ దంపతులు వారికి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనం తర్వాత శాలువాతో సన్మానించారు.

శ్రీవారి సేవలో కేంద్రమంత్రి



ప్రజాశక్తి -తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ వేదప్రకాష్ గోయల్ దర్శించుకున్నారు. ఆయనకు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేసి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.రంగనాయకుల మండపంలో వేద పండితులు పీయూష్ గోయల్ వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందించగా, అనంతరం శ్రీవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని టీటీడీ చైర్మన్ బి. ఆర్. నాయుడు అందజేశారు.

విమాన ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుజరాత్ లోని విమాన ప్రమాదంలో ఎఔతి చెందిన అందరికీ నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. భారత దేశంలో విమానాల సాంకేతిక పరిస్థితులపై ప్రభుత్వం పూర్తిస్థాయి అధ్యయనం జరపాలని, వాటి పరిస్థితి పై భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో భారత దేశంలో ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, కార్యదర్శి చంద్రకాంత్, గౌరవాధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు కేశవులు ఉడయార్, గురునాథం పాల్గొన్నారు.

ఎస్వీయూ 'ఐ'బ్లాక్ తెరవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి ఐ బ్లాక్ ను తిరిగి పరిశోదక విద్యార్థులకు కేటాయించకపోతే రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి తెలిపారు. పరిశోధక విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న సాకుతో ఇంజినీరింగ్ విద్యార్థులకు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ఐ బ్లాక్‌ను తిరిగి పరిశోధక విద్యార్థులకు కేటాయించకపోతే వర్సిటీ రిజిస్ట్రార్‌కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్, తేజ, బాల పాల్గొన్నారు.

అలిపిరి హోమం వద్ద భక్తుల కష్టాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అలిపిరి గోశాల వద్ద నిర్వహిస్తున్న హోమశాల వద్ద ప్రతిరోజూ భక్తులు తీవ్రస్థాయిలో కష్టాలు పడుతూ మనోవేదనకు గురవుతున్నారని టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఆరోపించారు. టికెట్ల కేటాయింపులో పారదర్శకత లోపించిందన్నారు. అక్రమాలు నివారించి, సౌకర్యాలు పెంచాలని సూచించారు. ప్రతిరోజూ తెల్లవారుజామున మూడు గంటల నుంచి హోమశాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, 50 టికెట్ల కోసం వందలు, వేల సంఖ్యలో గంటల తరబడి నిరీక్షించేలా చేయడం టిటిడికి ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆన్‌లైన్‌లో 150, ఆఫ్‌లైన్‌లో 50 టికెట్లు కేటాయిస్తున్నారని, హోమంలో పాల్గొనే వారికి దర్శనం అనుమతిస్తుండటం వల్ల దర్శనం దొరకని వారు పెద్దఎత్తున ఇక్కడికి చేరుతున్నారన్నారు.

టిటిడి ఫారెస్ట్ వర్కర్స్ యూనియన్ నేత సురేష్ మృతి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

టిటిడి ఫారెస్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే. సురేష్ సోమవారం తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన హఠాన్మరణానికి గురికావడం ఫారెస్ట్ వర్కర్స్ యూనియన్ కు, సిఐటియుకు తీరని లోటు. సురేష్ మృతికి సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిబిఎస్ మణ్యం, కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు నివాళి అర్పించారు. సుదీర్ఘకాలం పాటు టిటిడి అటవీ కార్మికుల సమస్యలపై చేసిన పోరాటంలో ముందుండి నడిపించారని ఈ సందర్భంగా కందారపు మురళి గుర్తు చేశారు.

కూటమి పాలనలో పురోగతి శూన్యం

ప్రజాశక్తి - నాయుడుపేట: కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పురోగతి సాధించలేకపోయిందని మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ పేర్కొన్నారు. సోమవారం నాయుడుపేట, అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుగరాజపట్నం పోర్టుపై కూటమి ప్రభుత్వం ఎలాంటి ముందడుగు వేయలేకపోయింద న్నారు.పోర్ట్ పూర్తయితే నిరుద్యోగులకు ఉపాధి, రాష్ట్రానికి ఆదాయ వనరుగా కూడా మారుతుందన్నారు. అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకునే పనుల్లోనే బిజీగా ఉన్నారు తప్ప యువతకు ఉపాధి, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఏమీ చేయడం లేదని మండిపడ్డారు.

మన్నవరం బెల్ పరిశ్రమకు ప్రాణం పోయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మన్నవరం బెల్ పరిశ్రమకు తిరిగి ప్రాణం పోయాలని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సోమవారం చింతా మోహన్ మన్నవరం పరిశ్రమపై నిరసన తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మన్నవరాన్ని, రాయలసీమ నిరుద్యోగ యువత ఆశల్ని నీరుగార్చాయని మండిపడ్డారు. వెంటనే మన్నవరం పనులు పున:ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పీసీసీ కార్యదర్శి డాక్టర్ బత్తెయ్య నాయుడు, బత్తయ్య, వెంకటముని, జనార్ధన్ రెడ్డి, గోపి, సురేష్, నాగూర్, వడివేలు, నరేంద్ర నాయుడు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యర్రావారిపాలెం ఎస్ఐగా బాలకృష్ణ

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: యర్రావారిపాలెం మండలం నూతన ఎస్సైగా బాలకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా ఉన్న ఆయన బదిలీల్లో భాగంగా ఎర్రావారిపాలెం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. మండల టిడిపి నాయకులు ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

టీచర్లకు ఎస్టీయూ స్వాగతం

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ:ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా వివిధ మండలాల నుండి బి.ఎన్. కండ్రిగ మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి వెంకటేష్‌ల ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో స్వాగత పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు యువశ్రీ మురళి, జగన్నాథం, శారదమ్మ, నాదెండ్ల మురళి, లీలా ప్రసాద్, బాలసుబ్రమణ్యం, బాలకృష్ణ, వరలక్ష్మి, నందిని, విమల, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు పాలస్తీనా సంఘీభావ దినం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతను తీవ్రంగా ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద మంగళవారం చేపట్టనున్న వామపక్షాల సంఘీభావ దినాన్ని జయప్రదం చేయాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇరవై మాసాలకు పైగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో 55 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని, వీరిలో మహిళలు, చిన్నారులే అధికంగా ఉన్నారని వాపోయారు. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పట్ల మెతక వైఖరిని అవలంబిస్తున్నదని, సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవాలని సూచించారు. భారతదేశం పాలస్తీనా ప్రజలకు సంఘీభావం ప్రకటించి, ఇజ్రాయిల్‌కు సైనిక, భద్రతా సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, గత 17 రోజులు సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నివాసం వద్ద ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో గూడూరు మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ధారా కోటేశ్వరరావు సమ్మె నోటీసును ఎమ్మెల్యేకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణం సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, కమిటీ సభ్యులు జి.మణి, యన్.వెంకటరమణ, ఆర్.ఆనంద్, పి.రాజ,పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటోలకు డిజిటల్ నెంబర్ల నమోదు

డిజిటల్ స్టిక్కర్ల అతికింపును పరిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: తిరుపతి, ఏఆర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం ఆటోలకు డిజిటల్ నెంబర్లు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు పాల్గొని డిజిటల్ నంబర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల సంరక్షణకు ఈ డిజిటల్ నెంబర్ల నమోదు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రయాణీకులకు ఆటో డ్రైవర్, ఓనర్ల వివరాలతో సహా సమాచారం అందుతున్నారు. ఆటో డ్రైవర్ల ప్రవర్తన, ఆటోల తమ వస్తువులు మర్చిపోయినపుడు ఈ డిజిటల్ సేవలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కోడ్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయబడుతుందన్నారు. ఆటో ఓనర్లు, డ్రైవర్లు ఈ డిజిటల్ కోడ్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవి మనోహరాచారి అదనప ఎస్పీ శాంతి భద్రతలు, నాగభూషణరావు అదనపు ఎస్పీ క్రైమ్, రామకృష్ణ చారి డిఎస్పి ట్రాఫిక్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ డిసిపిగా మహబూబ్ బాషా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ సిటీ ప్లానింగ్ అధికారిగా మహబూబ్ బాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిసిపిగా పనిచేస్తున్న మహా పాత్ర బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా డీసీపీగా బాధ్యతలు చేపట్టిన మహబూబ్ బాషా మాట్లాడుతూ తిరుపతి కార్పొరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పటిష్టం చేసి నగరంలో అక్రమ కట్టడాలు లేకుండా చూస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు విషయంలో టిడిఆర్ బాండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వడానికి కృషి చేస్తానన్నారు.

తిరుపతి అర్బన్ సర్వేయర్‌గా రమేష్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా రమేష్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సర్వేయర్‌గా ఉన్న జగదీష్‌కు పోస్టింగు ఇవ్వలేదు. రామచంద్రపురం తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా ఉన్నా రమేష్ బాబు తిరుపతికి అర్బన్ భద్రతలు చేపట్టడంతో అర్బన్ పరిధిలో భూ సమస్యలు లేకుండా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాత్రికి రాత్రే.. దళితుడి భూమి మాయం

■ తహశీల్దారు కార్యాలయంలో లీలలు ■ ఆన్‌లైన్‌లో అగ్రకులస్తుల పేరు మీదకు మార్పు ■ స.హ చట్టానికీ లొంగని రెవెన్యూ దొంగలు

ప్రజాశక్తి - తొట్టంబేడు : ఒకరి పేరు మీద ఉన్న భూమిని వేరొకరి పేరు మీదకు మార్చిన ఘనత తొట్టంబేడు మండల తహశీల్దార్ కార్యాలయానికి దక్కుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని చేమూరు రెవిన్యూ పరిధిలో సరిహద్దు కనుపర్తి గ్రామానికి చెందిన కుంపటి చలపతికి 1997 సంవత్సరంలో ప్రభుత్వం దరఖాస్తు భూమిని పంపిణీ చేసింది. దరఖాస్తు భూమి నమూనా సంఖ్య డి.కె.టి /223/ 4/1406 సంఖ్యను 30.06.1997 లో ఆయన పేరు మీద ప్రభుత్వం పట్టాను మంజూరు చేసింది. అప్పటినుండి 20.5. 2024 వ తేదీ వరకు ఆ భూమి కుంపటి చలపతి పేరు మీద ఆన్ లైన్ ఉంది. అయితే ఆ మరుసటి రోజు నుంచి ఆన్ లైన్‌లో చేమూరు గ్రామానికి చెందిన అగ్రకులస్తులు కె.సుప్రియ, కెవిఎస్ శ్రీనివాసులు (వైశ్యులు) పేరు మీద అను వంశకము ద్వారా మారిపోయింది. ఈ ఘటన తొట్టంబేడు రెవిన్యూ కార్యాలయ లీలలకు అద్దం పడుతోంది. అప్పటినుంచి బాధితుడు నా పేరు మీద ఉన్న భూమి వేరే వారి పేరు మీదకు ఎలా మార్చారంటూ కార్యాలయానికి తిరగని రోజు లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ భూమి మీద ఉన్న వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారానైనా తెలుసుకుందామని ప్రయత్నిస్తే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ ఒక్కొక్కసారి ఒక్కోరకంగా ఉన్న వివరాలను అందించాడని బాధితుడు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని



బాధితుడు చలపతి పేరున ఉన్న పత్రాలు → సుప్రియ పేరు మీదకు మారిన పత్రాలు

కలిసి తన గోడును వినిపించుకోగా ఆయన వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని బాధితుడు ఆందోళన చెందుతున్నారు. చట్ట ప్రకారం డీకేటి భూమిని ప్రభుత్వం రద్దు చేస్తే ఆ భూమిలో ప్రభుత్వం ఈ భూమి ఫలానా వారి పేరు నుంచి రద్దు చేయబడింది అంటూ సూచిక బోర్డును ఏర్పాటు చేయాలి. సంబంధిత వ్యక్తికి ప్రభుత్వ నోటీసు పంపించాలి. అలాంటిది ఏమి జరగకపో వడంతో అధికారులు అక్రమంగా తన భూమిని ఉన్నవారికి దోచి పెట్టారని బాధితుడు తన బాధను వెళ్ళగక్కుతు న్నాడు. ఆన్ లైన్‌లో పేరు మార్చిన సమయంలో తొట్టంబేడు మండల తాసిల్దారుగా శివరామ సుబ్బయ్య, వీఆర్వోగా మధు బాబు విధులు నిర్వహిస్తున్నారని తెలిపా రు. అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన నా భూమిని ఆన్ లైన్‌లో నా పేరు మీదకు మార్చాలని బాధితుడు కోరుతున్నాడు.

> **ఆర్డీవోను కలవండి..**
> ఈ సమస్య నా దృష్టికి వచ్చింది. అయితే గతంలో ఉన్న తహశీల్దార్ ఇచ్చిన ధ్రువపత్రాన్ని మార్చే అధికారం నాకు లేదు. తమపై అధికారి ఆర్డీవోను కలవాలని బాధితుడికి సూచించాము.
> - మధుసూధన్‌రావు, తహశీల్దార్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణంలోని సీపీఐ గాంధీనగర్, ఇందిరమ్మ కాలనీ శాఖ మహా సభలు కె.నారాయణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి ఎద్దడి నివారణకు, మౌలిక వసతులు కల్పనకు, పేదలకు ఇంటి స్థలాల మంజూరుకు అధికారులు కృషి చేయాలన్నారు.అనంతరం ప్రశాంతి నగర్, ఇందిరమ్మ కాలనీ, గాంధీనగర్ శాఖల నూతన కార్యదర్శులను ఎన్నుకున్నారు. ప్రశాంతి నగర్ కార్యదర్శిగా కృష్ణ, సహాయ కార్యదర్శిగా శేషయ్య , ఇందిరమ్మ కాలనీ శాఖ కార్యదర్శిగా కరిముల్లా, సహాయ కార్యదర్శిగా గౌసున్నిసా, గాంధీనగర్ శాఖ కార్యదర్శిగా రాజ, సహాయ కార్యదర్శిగా సుజాత , శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ.టి.యూ.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో సంక్షేమం శూన్యం : కిలివేటి

ప్రజాశక్తి - నాయుడుపేట: కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం శూన్యమని, ప్రజలను మోసగిస్తూ పాలన చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. నాయుడుపేట, వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో 'జగన్ అంటే నమ్మకం–బాబు అంటే మోసం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆరు మండలాల నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కిలివేటి సంజీవయ్య కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందన్నారు. విధ్వంసకర పాలనకు ఈ పుస్తకంలోని ప్రతి అక్షరం సత్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైయస్సార్సీపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచకం తప్ప అభివృద్ధి లేదు : నూకతోటి రాజేష్

ప్రజాశక్తి - కేవీబీపురం: కూటమి పాలనలో అరాచకాలు, తప్పుడు కేసులు వంటి రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప, అభివృద్ధి లేదని వైసీపి సత్యవేడు సమన్వయకర్త నూక తోటి రాజేష్ ఆరోపించారు. కేవీబీపురం మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలో జరిగిన 'జగన్ అంటే నమ్మకం–బాబు అంటే మోసం' అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు తప్పుడు హామీలు ఇవ్వడం కొత్తేమి కాదని, అధికారంలోకి వచ్చిన తరువాత ఓట్లు వేసిన ప్రజలను మోసం చేయడం సర్వసాధారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికసంఘం అధ్యక్షుడు బీరేంద్ర రాజు, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు తేరణి ధనుంజయరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బుర్రా మాదవీరెడ్డి, బుచ్చినాయుడుకండ్రిగ మండల అధ్యక్షుడు మణి నాయుడు, వరదయ్యపాళెం మండల అధ్యక్షుడు నాయుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు మందులు పిచికారీ చేయాలి : కమిషనర్

తిరుపతి టౌన్ : నగరంలోని మురుగునీటి కాల్వల్లో దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్కావెంజర్స్ కాలనీలో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. డ్రైనేజీ కాల్వలు, రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉన్నారు.

ఆక్యుపేషనల్ హెల్త్ సర్వీసెస్‌పై సెమినార్



ఉద్యోగులకు ధృవపత్రాలను అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పారిశ్రామిక సంస్థలలో అక్కడి ఉద్యోగులకు ఆక్యుపేషనల్ మెడిసిన్ హెల్త్ సర్వీసుపై రాణిపేట లోని తిరుమల మిషన్ హాస్పిటల్‌లో ఒక రోజు సెమినార్‌ను ఆక్యుపేషనల్ హెల్త్ ట్రస్టీ డాక్టర్ జయరాజ్ సోమవారం ప్రారంభించారు. తిరుమల మిషన్ హాస్పిటల్ నిర్వహించిన ఈ సెమినార్‌లో మురుగప్ప గ్రూప్, టాటా ఇంటర్నేషనల్, కోస్టల్, పాన్యూల్, స్టీల్1, తిరుమల కెమికల్స్, అల్ట్రామెరైన్, పిగ్మెంట్స్, స్టాల్ ఇండియా వంటి వివిధ కంపెనీలకు సంబంధించి 60 మందికిపైగా సీనియర్ అధికారులు, కార్యనిర్వాహకులు, ప్రతినిధులు పాల్గొని ఆక్యుపేషనల్ హెల్త్ సేవలను అందించడంలో సమస్యలు, సవాళ్లపై అభిప్రాయాలను పంచుకున్నారని తిరుమల మిషన్ హాస్పిటల్ సీఈవో ఆనంద్ రంగాచారి తెలిపారు. ఆనంద్ రంగాచారి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో తిరుమల మిషన్ హాస్పిటల్ సామాజిక శ్రద్ధతో తక్కువ ఖర్చుతో నైపుణ్యత కలిగిన వైద్యులచే వైద్య సేవలను అందిస్తోందన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న మెటల్, స్టాంపింగ్ వలన గాయపడిన ఉద్యోగులకు ఉత్తమ వైద్యులతో చికిత్స అందిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రభుత్వ సంస్థల సహకారంతో ఇప్పటివరకు వెయ్యి మంది కార్మికులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించామన్నారు. తిరుమల మిషన్ ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్.రామసామి పునరావాస కేంద్రం ద్వారా మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గత 15 ఏళ్లలో 1000 మందికిపైగా మామూలు మనుషులను చేసామన్నారు. ఈ సెమినార్‌లో ఆక్యుపేషనల్ హెల్త్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ జయరాజ్, హాస్పిటల్ సీనియర్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పాల్, డైటీషియన్ దర్శిని పాల్గొన్నారు.

గిరిజన గ్రామానికి రహదారి ఏర్పాటు చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - ఓజిలి: గిరిజన గ్రామానికి రహదారి ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు వడ్డీపల్లి చెంగయ్య , శివకవి ముకుందలు మాట్లాడుతూ ఓజిలి మండల పరిధిలోని ఏనుగువాడకు గత 40 సంవత్సరాలుగా శాశ్వత రహదారి ఏర్పాటు వేయకపోవడం సిగ్గుచేటన్నారు. గిరిజనులు, పేదలు అంటే ఈ పాలకులకు పట్టదాని ప్రశ్నించారు. అధికారులు, పాలకులు వెంటనే స్పందించి ఏనుగువాడ గిరిజనులకు రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాత్రి సమయాలలో ఏమైనా ఆపదలు సంభవించినప్పుడు హాస్పటల్‌కి వెళ్లే లోపే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం స్పందించకపోతే సిపిఎం పార్టీ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీ వాసులు చిన్నయ్య, ఈశ్వరయ్య, గోపాలు, వెంకటస్వామి, సురేష్, చిన్న, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

రుయాలో 'ఎ వన్' కార్మికులకు వేతన బకాయిలివ్వాలి

తిరుపతి సిటి : రుయాలో పనిచేస్తున్న 'ఏ'వన్ సర్వీసు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలు చెల్లించాలని సూపరింటెండెంట్‌కు సిఐటియు, ఎఐటియుసి సంయుక్త ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.వేణుగోపాల్, ఎఐటియుసి మెడికల్ అండ్ హెల్త్ కార్యదర్శి పి.మహేంద్ర మాట్లాడుతూ మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్యూటీకి రావాలన్నా ఆటో ఛార్జీలు 50 రూపాయలు అవుతుందన్నారు.'ఎ1' కాంట్రాక్టర్ గడువు ముగిసినా, తిరిగి అదే కాంట్రాక్టర్‌కు కట్టబెడుతున్నారంటే ఇందులో ఏదో మతలబు ఉందన్నారు. అగ్రిమెంట్‌లో 220 మంది దగ్గర పని చేయించాలని ఉంటే కేవలం 80 మందితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించి, పని భారాన్ని తగ్గించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హాకర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.బుజ్జి, కార్మికులు నిర్మల, ఉషారాణి, భాను, అనురాధమ్మ, రమణమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఆటో బోల్తా.. చిన్నారికి గాయాలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పచ్చలమ్మ గుడి వద్ద సోమవారం శ్రీకాళహస్తి నుండి బుచ్చినాయుడు కండ్రిగ వైపు వస్తున్న ఆటో అధిక వేగంతో రావడంతో రోడ్డు పక్కన ఉన్న పెద్ద మట్టి గుట్టను ఢీకొని తిరగబడింది. అందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులలో ఒక చిన్న పాపకు తీవ్ర గాయాలైనట్టు పోలీసులు తెలిపారు. గాయాలైన పాపను శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ తరలించి చికిత్స చేయిస్తున్నారు. బోల్తా పడిన ఆటోని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు బుచ్చినాయుడు కండ్రిగ సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ నాయుడు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతి చెందిన బాలాజీ రెడ్డి (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : కాసేపట్లో ఇంటికి చేర తాడనగా వ్యక్తిని మృత్యువు కబళించింది. ఇంకో 5 నిముషాల్లో నీ ముందుంటానంటూ భార్యకు బాసచేసి అంతలోనే కడతేరిపోయాడు. గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వ్యక్తి దుర్మరణం పాలైన దుర్ఘటన మంగళవారం రాత్రి శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోని మదనపల్లి–నాయుడుపేట జాతీయ రహదారి కళ్లిపూడి సర్వీస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు..తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ గ్రామానికి చెందిన పెద్దాసరి సుధాకర్ రెడ్డి, పెద్ద కుమారుడు పెద్దాసరి బాలాజీ రెడ్డి(34) సమీపంలోని పరిశ్రమల్లో చిన్నచిన్న కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 9 నెలల కిందటే వివాహమైంది. ఈ నేపథ్యంలో కజారియా పరిశ్రమలో ఓ కాంట్రాక్ట్ పని చేసేందుకు కొటేషన్ ఇచ్చి వస్తుండగా కళ్లిపూడి సర్వీస్ రోడ్డు వద్ద నెల్లూరు వైపు నుంచి తిరుపతి వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బాలాజీ రెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. బాలాజీ రెడ్డి హెల్మెట్ ధరించినా ప్రాణాలను రక్షించుకోలేక పోయాడు. స్థానికులు సమాచారం మేరకు టూ టౌన్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని బాలాజీ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. మరి కాసేపట్లో ఇల్లు చేరతానన్న భర్త చావు కబురు తెలియడంతో కొత్తగా పెళ్లయిన ఇల్లాలు గుండెలు బాదుకుంది.

వినతులు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలలో స్వీకరించిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తామని తహశీల్దార్ శైలాకుమారి తెలిపారు. సోమవారం దొరవారిసత్రం తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి, ప్రజా సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భూ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్, వ్యవసాయ శాఖ అధికారి జ్యోతిర్మయి, హౌసింగ్ ఏఈ మోహన్, వెలుగు ఏపిఎం మునిరాజ, ఉపాధి హామీ ఏపీవో ఉష, అంగన్వాడి సూపర్వైజర్ అంకమ్మ, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

తుడా విసిగా శుభం బన్సల్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వీసిగా ఉన్న మౌర్య రిలీవయ్యారు.ఈ సందర్భంగా శుభం బాన్సల్ మాట్లాడుతూ తుడా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయనను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తుడా ఎస్సీఈ కృష్ణారెడ్డి ఈఈ రవీంద్రయ్య, డిఈ భాష, సిపిఓ దేవికుమారి పాల్గొన్నారు.

కేంద్ర దివ్యాంగుల కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-క్యాంపస్: కేంద్ర దివ్యాంగుల కమీషనర్ గోవిందరాజన్ శ్రీవారి దర్శనార్థం తిరుపతి వచ్చిన సందర్భంగా కొర్లగుంటలోని రవీంద్ర భారతి హై స్కూల్ కరస్పాండెంట్ బి.రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అపుస్మా రాయల సీమ జోన్ అధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ విశ్వనాద రెడ్డి, విశ్వం స్కూల్స్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి, ఆర్ఎస్ కాలేజి కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఇందియా వ్యక్తిత్వ వికాస నిపుణులు జైసియం బాబు, అభయహస్త గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి, ఈసి మెంబర్ మధు, గోవిందరాజన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవిందరాజన్ మాట్లాడుతూ వికలాంగుల హక్కులు అమలు చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కి సోమవారం సీఐటీయు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలన్నారు. వారికి తల్లికి వందనం కూడా వర్తించకపోవడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి శివకవి ముకుంద, వాటర్ సెక్షన్ ఎలక్ట్రిషన్ బిల్ కలెక్టర్లు, కార్మికులు పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge : Gudur
S.O.P.No. 95 / 2025

1. Shaik Nazia, W/o Late Mahaboob basha
2. ShaikThofiq, S/o Late Mahaboob basha
3. Shaik Khaleed, S/o Late Mahaboob basha

All are residing at Muslim Street - Kota, Kota Village, Post, Mandal, Tirupati district.
...Petitioners.
Vs
Nil ...Respondent.

జనరల్ నోటీసు

పై నెంబరున పిటీషనర్లుకు ఒకటవ వారికి భర్త, రెండు మరియు మూడు వార్లకు తండ్రి గారైన లేట్ షేక్ మహబూబ్ బాషా తాలూకా ఈ క్రింది షెడ్యూలు లో చూపిన ఇంటి స్థలమునకు గాను పిటీషనర్లును ఆయన వారసులుగా గుర్తించి వారసత్వపు సర్టిఫికేటు మంజూరు చేయమని కోరుతూ పై పిటీషనర్లు పై తెలిపిన కోర్టులో ను దాఖలు చేసియున్నందున, సదరు పిటీషనర్లపై ఎవరికైననూ ఆక్షేపణలు ఉన్నయెడల తే. 19–06–2025 దిన ఉదయం 10.00 గంటలకు పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

Petition Schedule

Sri Potti Sriramulu Nellore district (Presently Tirupati district) - Gudur Registration district- kota sub district- chittamuru mandal- Chittamuru panchayath - Chittamuru (kothagunta) village- khath no-282- Dry - Survey no.257-1-an Extent of 7.63 ankanams -61.04 sq. yards aut of -A.C.1- 34.5 cents- boundaries and measurements :
North : Land of Duvvuru Lokanadha Reddy, Measuring 11 Feet.
South : Mallam- Naidupeta R&B Road, Measurung 11 Feet.
East : Land of Duvvuru Lokanadha Reddy, Measuring 50 Feet.
West : Land of Duvvuru Lokanadha Reddy, Measuring 50 Feet.

ఎన్. మధుసూదన్‌రావు, B.A, B.L.,
పిటీషనర్లు తరపు న్యాయవాది,
కోట మరియు గూడూరు, తిరుపతి జిల్లా.
CELL : 9440197007, 9581858007.

ఘోషా ఆసుపత్రి గోస

ఎవరికి పట్టేను..?

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి నడి బొడ్డులో ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఘోషా ఆసుపత్రి పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. బ్రిటీష్ పాలనలో, వెంకటగిరి రాజాల సంస్థానంలో ఏర్పడిన ఏకైక ప్రసూతి వైద్యశాల ఇది. సామాన్యుడి నుండి సంపన్నుడి వరకు ఎంతో మందికి పురుడు పోసిన ప్రసూతి వైద్యశాలగా గుర్తింపు పొందింది. జిల్లాలోని 5 తాలూకాలతోపాటు సరిహద్దున వున్న చిత్తూరు జిల్లా ప్రజలకు కూడా సేవలందించిన ఈ ఆసుపత్రి నేడు శిధిలావస్థకు చేరుకుంది. పదేళ్ల క్రితమే ఈ ఆసుపత్రిని తీసివేసేందుకు సూచనలు రావడంతో క్రమంగా ఆసుపత్రి వైభవం కనుమరు గయింది. పట్టణ నడి బొడ్డున ఉన్న ఈ ఆసుపత్రి స్థలం కోట్ల రూపాయల విలువైనది కావడంతో, ప్రజా ప్రతినిదుల కన్ను పడిందనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. పురపాలక సంఘంవారు ఒకడు గు ముందుకేసి ఏకంగా వ్యాపార సముదాయం కడుదామని తీర్మా నం కూడా చేశారు. వైద్య సేవలకు వినియోగించాల్సిన ఆసుపత్రి స్థలాన్ని వ్యాపార సముదాయానికి మార్చడమేమి టని సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తాయి. వెంకటగిరి రాజాలు హైకోర్టుకు వెళ్ళి ఈ తీర్మానాన్ని నిలుపుదల చేశారు. ఈ స్థలంలో నూతన భవనాలు నిర్మించి, బంగారుపేట పిహెచ్‌సిని కొద్దికాలం ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ పిహెచ్‌సి తిరిగి యధాస్థానంలోకి మారడంతో ఈ భవనాలు పట్టించుకొనే నాధుడే కరువయ్యాడు. ఈ భవనంలో అధునాతన ఉచిత కంటికి వైద్యపరికరాలు, విలువైన వస్తుసామగ్రి నిరుపయోగంగా మారిపోయాయి. లక్షలాది రూపాయిలతో నిర్మించి ఆసుపత్రి భవనాన్ని ఉపయోగం తేవాల్సిన బాధ్యత అధికారులకు ఎంతైనా ఉంది. 2006 సంవత్సరంలో నిర్మించిన ఈ నూతన భవనాల గోడలకు చెట్లు మొలచి, గోడలు బీటలు వారుతున్నాయి. భవనాలకు ఉన్న అద్దాలను అకతాయిలు పగల గొట్టటంతో ప్రభుత్వ ఆస్థికి నష్టం వాటిల్లుతోంది. పట్టణ నడి బొడ్డున ఉన్న ఈ విలువైన స్థలం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. వివిధ పనులపై వచ్చే ప్రజలు బహిర్భూమికి వాడుతుండడంతో ఆసుపత్రి భవనాలు అధ్వానస్థితికి చేరుకున్నాయి. ఇకనైన ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి విలువైన భూమని, ఘన చరిత్ర కలిగిన ఈ భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



1920 లో వెంకటగిరి మహారాణి రాణి రత్నమ్మ నిర్మించిన ఘోషా ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం (ఫైల్ ఫోటో)

2006 లో నిర్మించిన ఆసుపత్రి (ఫైల్ ఫోటో)

ఘోషా ఆసుపత్రి (ఫైల్ ఫోటో)

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుండి వంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం : రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రైతు సేవ కేంద్రాలలో రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పంట సాగు చేసుకునేందుకు వీలుగా 400 క్వింటాల్ రాయితీ వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం అందించిన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి చిన్నబాబు, వ్యవసాయ శాఖ అధికారిణి మమత, టిడిపి సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, రమణ రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, విజయ్ కుమార్ రెడ్డి తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండల పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి లేదంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటిని అంగన్వాడీలకు కూడా వర్తింపజేయాలని సోమవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్‌కు అంగన్వాడీ కార్యకర్తలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తమకు వర్తించడం లేదన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం వంటి పథకాలు తమ పిల్లలకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామన్న ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడంలేదని వాపోయారు.

పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని పంట పొలాలలో సోమవారం సబ్ డివిజన్ నూతన వ్యవసాయ సంచాలకులు నాగార్జున ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారిణి విజయభారతి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు ఎలా పొందాలో తెలియజేశారు. వరి పైరుకు వస్తున్న నల్లి తెగులుపై ఏ మందులు పిచికారి చేయాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ రోడ్డుకు మరమ్మతులు చేయండి

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట బీసీ హాస్టల్ విద్యార్థులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని జెవివి ఆధ్వర్యంలో ఎంపీడీవో సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జన విజ్ఞానవేదిక కార్యదర్శి కుప్పస్వామి, విద్యా వికాస వేదిక కన్వీనర్ వెంకట రమణలు మాట్లాడుతూ రేణిగుంట బిసి హాస్టల్‌కు వెళ్లే రోడ్డు గుంతల మయమైందని, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నామని తెలిపారు.

కార్పొరేట్ పాఠశాలల దోపిడి అరికట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న పిడియస్‌యు నాయకులు

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. తిరుపతి నగరంలో పీడీఎస్యూ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య, ఎస్సార్,ఆక్స్‌ఫర్డ్, భాష్యం, ఎన్ఆర్ఐ లాంటి విద్యాసంస్థలు విచ్చలవిడిగా ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రభుత్వ విద్యాను బలుపేతం చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. జీవో నెంబర్ 77ను రద్దు చేస్తానని చెప్పి ప్రతి ఒక్క విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చి విద్యా సంవత్సరం ప్రారంభమైన ఇప్పటివరకు రద్దు చేయలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 కోట్లా రూపాయల ఫీజులంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని దానికి సంబంధించి జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి సిద్ధమైతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్, జునిత్ భాష, అంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శులు జాకీర్, రాంబాబు, వీరేంద్ర ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు మానస, ధనశేఖర్, అఖండ, రమణ, షారుక్ లు పాల్గొన్నారు.

అర్థశాస్త్ర విభాగపతిగా ఆచార్య రాధిక

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని అర్థశాస్త్ర విభాగపతిగా ఆచార్య కె.రాధిక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2008లో అర్థశాస్త్ర విభాగంలో సహ ఆచార్యురాలిగా ఆమె చేరారు. అప్పటి నుంచి అనేక మంది పీహెచ్డీ మరియు ఎంఫిల్ విద్యార్థులకు పరిశోధనా మార్గదర్శకురాలిగా పనిచేశారు. బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యురాలిగా కూడా విశేష సేవలందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్వీయులో ఆర్థికశాస్త్ర విభాగాన్ని, బోధనా, పరిశోధన రంగంలో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పీజీ విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యనందించి, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ను పలువురు ఆచార్యులు, పరిశోధకులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

తల్లికి వందనం.. పేద విద్యార్థులకు వరం

ప్రజాశక్తి -వరదయ్యపాలెం: ప్రభుత్వం పంపిణీ చేసిన తల్లికి వందనం పేద విద్యార్థుల పాలిట వరమని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం పేర్కొన్నారు. వరదయ్యపాలెం మండలం, అంబికా పురం, జడ్పీ హైస్కూల్‌లో సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విద్యార్థులకు ప్రభుత్వం అందించిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా సామగ్రి కిట్‌లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారికి విద్యా సామగ్రి అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధి, వెందోడులో స్విమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జ్యోతి, డాక్టర్ హరిత, ఎన్.మస్తానయ్య, ఏఎన్ఎం రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వృద్ధుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని న్యాయవాది దినకర్ తెలిపారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినాన్ని సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్సీ రాఘవేంద్ర ఆదేశాలు మేరకు కార్వేటి నగరంలో సోమవారం నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాది దినకర్ మాట్లాడుతూ వృద్ధులకు అనేక రక్షణ చట్టాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.

హెచ్‌పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ దాతృత్వం

ప్రజాశక్తి -ఏర్పేడు: కుక్కలగుంట, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌పీసిఎల్ సేల్స్ ఆఫీసర్ బి.సురేష్ కుమార్ వారి సతీమణి శ్రీలేఖ ఆధ్వర్యంలో పిల్లలకు విద్యాసామగ్రి, పాఠశాలకు వంట సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ రవి, స్కూల్ టీచర్ మురళి, అంగన్వాడి టీచర్ మేకల లక్ష్మీ, జితేంద్ర గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారికి సన్మానం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ : బుచ్చినాయుడు కండ్రిగ మండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు చేపట్టిన షణ్ముగంను మండల తెలుగుదేశం నాయకులు ముని చంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు, మాజీ జెడ్పిటిసి వీర రాఘవులు, రామనాథం శ్రీను, పురుషోత్తంలు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు పోవాలని కోరారు. స్పందించిన ఏవో రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి సిటి: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నలుగురు లబ్దిదారులకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన కార్యాలయంలో అందించారు. 11వ డివిజన్‌కు చెందిన రాధాకృష్ణ రాజు సతీమణి వసంత అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. రాధాకృష్ణ రాజుకు రెండు లక్షలా డెబ్బయ్ నాలుగు వేల రెండు వందలా అరవై ఐదు రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కను ఎమ్మెల్యే ఆయనకు అందించారు. అలాగే 44 వ డివిజన్ కు చెందిన లక్ష్మీదేవికి లక్షా తొంభై మూడు వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయల చెక్‌ను ఎమ్మెల్యే అందించారు. ఈమె భర్త సుబ్రమణ్యం శెట్టి అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా 36వ డివిజన్ ఎస్ డి రోడ్డ్‌కు చెందిన ఆర్. భానుప్రకాష్‌కు లక్షా నలభై మూడు వేల మూడు వందల ముప్పయ్ ఎనిమిది రూపాయల చెక్‌ను ఎమ్మెల్యే ఇచ్చారు. అలాగే 8వ డివిజన్ కు చెందిన వై.మురళీకి లక్షా ఇరవై ఎనిమిది వేలా నాలుగవందలా తొంభై మూడు రూపాయల చెక్ ను అందుకున్నారు. ఇంటి పెద్ద అనారోగ్యం పాలై తే కుటుంబమంతా ఇబ్బంది పడుతుందని ఆ ఇబ్బందిని కొంతైనా తగ్గించడానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్, ఆర్కాట్ కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.